"ఆశ్చర్యంగా లేదూ?"

"నో. నాట్ ఎటాల్"

"ఏమిటి!? మన రమణమూర్తి సుమలతని— మన టైపిస్టు సుమలతని — పెళ్ళాడబోతున్నాడంటే నీకు ఆశ్చర్యంగా లేదూ?" రెట్టించి అడిగాడు నారాయణరావు.

"అచ్చ తెలుగులో చెప్పాలి గావాల్ను తమకి. లేదు. ఎంత మాత్రమూ లేదు." నొక్కి వక్కాణించాడు వామనరావు.

ఆశ్చర్యపోయాడు నారాయణరావు.

— రమణమూర్తి సుమలతని పెళ్ళాడబోతున్నందుకు కాదు. అందుకు అతను అంతకుముందే చాలా చాలా ఆశ్చర్యపోయాడు. అదయి పోయింది.

ఇప్పటి ఆశ్చర్యం కేవలం ఆ షాకింగ్ న్యూసు' వామనరావుకి ఆశ్చర్యాన్ని కలిగించనందుకుమాత్రమే!

* * *

చుక్కల్లో చంద్రుడిలా, ఆ ఆఫీసులో పాతిక మంది మగ పురుగుల మధ్య ఒకే ఒక్క ఆడ పురుగు టైపిస్టు సుమలత.

చుక్కల్లో చంద్రుడెంత ఆకర్షణీయంగా ఉంటాడో ఆ ఆఫీసులో సుమలత కూడా అంతే. సహజమే కదా మరి! అయితే నిక్కచ్చిగా నిజమే చెప్పుకోవాలంటే ఆమెకి ఉన్నన్ని క్వాలిఫికేషన్లు ఆ చంద్రుడికి లేవనే చెప్పాలి.

ఆమె నవ్వితే కురిసే వెన్నెల ఆ చంద్రుడు కురిపించే వెన్నెల కన్నా ఎన్నో రెట్లు బాగుంటుంది.

అందాలు చిందే ఆమె సుందర వదన బింబం ముందు ఆ చంద్రుడు తెలుపూ మెరుపూ ఒకింత ఎక్కువే అయినా వెలాతెలానే పోతాడు.

ఆ చంద్రుని సొగసుకు కనులు చెదిరినా తారకలు తట్టుకొని గగనాన నిలబడ గలుగుతున్నాయి. కాగా సుమలత సొగసుకు, సోయగానికి కనులు చెదిరిన ఆఫీసు పురుగులు మాత్రం ఏకంగా గతులే తప్పేస్తున్నాయి.


అలా, ఏ విధంగా చూసినా కంపేరిటివ్‌గా సుమలత ఆ చంద్రుడికన్నా మిన్నే! ఈ నిజాన్ని ఎవడైనా కాదన్నాడూ అంటే వాణ్ణి ఒట్టి దేభ్యం గాడు అనుకోవాల్సిందే!

"ఐ డోంట్ ఎగ్రీ" అని రమణమూర్తి అన్నప్పుడు నిజంగా అతణ్ణి దేభ్యాన్ని చూసినట్టే చూశాడు నారాయణరావు.

ఆ రోజు లంచ్ అవర్‌లో సుమలత అందచందాలని అంగుళం అంగుళం అనర్గళంగా వర్ణించి, తన్మయత్వంలో భాషని ఖూనీ చేసేస్తున్నానే అన్న జ్ఞానమైనా లేకుండా, "అసలిటా ఆ చందమామని తలదన్నే కుసుమ కోమల మందరాంగి సుమలతాదేవి పని చేస్తున్న ఈ ఆఫీసులో మనమూ పనిచేయడం నిజంగా మన పూర్వజన్మ సుకృతం. ఏమంటావ్?" అని అడిగాడు నారాయణరావు రమణమూర్తిని.

అప్పుడన్నాడు రమణమూర్తి ఆ మాట—అదే 'ఐ డోంట్ ఎగ్రీ' అని.

అప్పుడు చూశాడు నారాయణరావు వాణ్ణి. అదే దేభ్యాన్ని చూసినట్టు.



"అయితే ఆ చంద్రుని కన్నా మన సుమలత దేనిలో తీసిపోయిందంటావ్?" అడిగాడు కోప్పడుతూ నారాయణరావు.

"డోంట్ బి యాంగ్రీ. సీ ... దే రీస్ ఎ ప్రావెర్బ్ ఇన్ ఇంగ్లీష్ — ఆల్ దట్ గ్లిట్టర్స్ ఈజ్ నాట్ గోల్డ్ ..." అని రమణమూర్తి ఇంకా ఏదో చెప్పబోతుంటే కస్సుమంటూ మధ్యలో అడ్డు తగిలాడు నారాయణరావు. "బి ఫెయిర్. డొంక తిరుగుళ్ళొద్దు. మన సుమలత ఆ చంద్రుని కన్నా దేనిలో ఇన్‌ఫీరియర్ అని నే నడుగుతూంటూ."

మిత్రుడు కస్సుమనడంతో తాను బుస్సుమన్నాడు రమణమూర్తి.

"అదే నేను చెపుతూంటు. ఆ అందాల చంద్రునిలో ఎన్ని మచ్చలున్నాయో మన అందాల భరిణెలో అంతకు నూరింతలు ఎక్కువ మచ్చలున్నాయి."

"సో మచ్చల విషయంలో కూడా షి ఈజ్ సుపీరియర్ టు దట్ బ్లడీ చంద్రుడు అన్నమాట!" అని అనబోయి నాలుక కరుచుకొని "వ్వాట్?!" అంటూ నోరెళ్ళ బెట్టాడు నారాయణరావు.

అప్పుడు చెప్పాడు రమణమూర్తి — సుమలత గతంలో, అంటే ఇక్కడికి రాక ముందు, అంటే కాలేజీ జీవితంలో ఎవరెవరితో ఎన్నెన్ని గ్రంథాలు నడిపినదీను.

చెప్పి, ఆ పైన అన్నాడు — "ఎర్రగా బుర్రగా కంటికి నదురుగా ఉంది గదా అని మనసు పారేసు



దీపిక  చిత్రం—ఎమ్. ఎస్. కుమార్

కోవడం లాంటి పిచ్చి పన్లేమైనా చేస్తేవేవా! జాగ్రత్త! మనం కోరుకోవాల్సింది మేడిపళ్ళను కాదు సుమా! ఏమంటావ్? అని.

ఏమంటాడు నారాయణరావు? — మెరిసేదంతా మేలిమి కాదని తెలిసొచ్చాక!

అయినా అప్పటికీ ఆపుకోలేక చిన్న అనుమానాన్ని వెలిబుచ్చాడు — "నువ్వు చెప్పినదంతా నిజమే నంటావా?" అని.

అది విని కోప్పడిపోయాడు రమణమూర్తి. "కావలసిన కట్టుకథ అల్లి చెప్పడానికి ఆవిడ నాకేం శత్రువా? లేనివి నే నెందుకు చెబుతాను? ఆఫ్‌కోర్స్, నేను కళ్ళతో చూసిందికాకపోవచ్చుగాని, ఒకే కాలేజీలో కలిసి చదువుకున్నాం. అక్కడ మా కాలేజీలో ఆమె గురించి ప్రచారంలో ఉండిన కథలే నేను నీకు చెప్పాను. దట్సాల్. నువ్వు నా ఫ్రెండ్‌వి కాబట్టి, నేను నీ వెల్ విషర్‌ని కాబట్టి. దట్సాల్."

అంతటితో ఆగిపోలేదు అది.

అడివిలో ఒక మూల అగ్గి రాజుకుంటే ఆ అగ్గి అడివంతా అలుముకుపోవడానికి ఎంతసేపు పడుతుందో అంతకన్నా ఒకింత తక్కువసేపులోనే "సుమలతా దేవి గత చరిత్ర ఇదటా!" అని ఆ ఆఫీసంతా ఆ వార్త ప్రాకిపోయింది.


ఒకరి చెవు లొకరు కొరికేసుకుని, మొత్తానికి అందరూ అంతో ఇంతో సంతోష పడిపోయారు— ఎవరిమటుకు వాళ్ళు — 'గతంలో గ్రంథాలు నడిపించంటే మున్ముందు ఎప్పుడైనా నన్ను కటాక్షించక పోతుందా?' అని ఆశపడిపోతూ.

ఆశపడి ఎవ్వరూ అంతటితో ఊరుకోలేదు. ఊరుకోరు. ట్రై చేసి చూశారు. చూస్తారు మరి!

ఎవరు ట్రై చేసినా ఏకాంతంలోనే గాబట్టి, ఎంతమంది చెప్పుదెబ్బలు తిన్నారో, ఎంతమంది చెంప దెబ్బల్లు తిన్నారో, ఎంతమంది ఒట్టి చివాట్లతోనే బయటపడగలిగేరో తెలియదుగాని, మొత్తానికి సుమలత మాత్రం ఎవర్నీ కటాక్షించలేదు.

కటకటలాడిపోయారు.

కడుపుమండి కొందరు తిట్టుకున్నారు — "పెద్ద

ఉత్సాహము నిచ్చు సరిక్రొత్త పానీయము "చికాఫ్"
Ambal's
CHICOF
CHICORY
ఆరోగ్యకరమైనది, సువాసనగలది, రుచికరమైనది. ఒక కప్పు వేడిపాలలో 1/4 టీ స్పూను చికాఫ్ వేసికొని అందుకు తగినంత పంచదారకలిపి త్రాగండి. చికాఫ్ ఇతర పానీయములకన్న సరసమైనది—పొదుపైనది.
ADWAVE/AC/670B


శ్రీ అంబాళ్ & కో.
విరుదునగర్, 626 001 (తమిళనాడు) 26-4-42 జ్ఞానజశివ స్ట్రీట్
గాంధీనగర్, విజయవాడ (ఆంధ్రప్రదేశ్)

పచ్చి త్రప్పు వేషాలేస్తోంది ఎవడికి గోడదనో [illegible] అసలు రంగు' అని.

మనసుతో ఎన్ని తిట్టుకున్నా పైకేం లా తెలుసుగా?

ఒకవేళ ఎవడైనా తెగించి పైకే ఆ పుకార్లు కూసినా గాని 'నేప్' చేసేది గాలి సుమంత. తానేమో, తన పనేమో అన్నట్టుగా ఉండేది.అందువేత నెట్టుకు రాగలిగెది.

''కాలేజీలో లెక్చరుడు నిప్పు లాడిన మాట ఏమో గాని,ఇప్పుడు మాత్రం కొరుకుడు పడి వావడం లేదు ఎలాగోయ్?'' అని వాపోయే వాడు తరచుగా నారాయణరావు, రమణమూర్తి వద్ద.

తడవ కొకటి చెప్పేవాడు రమణమూర్తి.

ఏ తడవ అతనేం చెప్పిందీ ఇప్పుడు అనవసరంగాని, అల్లాంటి దుశ్చరిత్ర గల సుమలతని అతఁ డిప్పుడు పెళ్ళి చేసుకోబోతున్నాడు.

అదీ గమనించవలసిన విషయం.

అల్లాంటి విషయం వామనరావుకి ఆశ్చర్యాన్ని కలిగించకపోవడం నిజంగా ఆశ్చర్యకరమే!

అందుకే నారాయణరావు ఆశ్చర్యపోయాడు.

* * *

నారాయణరావు ఎంతసేపటికీ ఆశ్చర్యం నుంచి కోలుకోక పోవడం చూసి అన్నాడు వామనరావు— ''ఐ విల్ లెట్ యు నో ది బేక్‌గ్రౌండ్ స్టోరీ బిహైండ్ ఇట్'' అని.

''ఏ మా కథ?'' అని నారాయణరావు కుతూహలంగా ప్రశ్నించకుండానే, అంటే అతగా డికా ఆశ్చర్యం లోంచి వెలికి రాకుండగానే చెప్పడం ప్రారంభించాడు వామనరావు.

వింటున్నాడు నారాయణరావు.

పూర్తిగా చెప్పేసి వామనరావు కథ ముగించగా, అంతా విని కథంతా తెలుసుకున్న నారాయణరావు పళ్ళు కొరుకుతూ అన్నాడు: ''దొంగ రాస్కెల్! ఎంత పని చేశాడు!''

''ఏమిటు రమణమూర్తినా? ఏం, ఇప్పు డేమంత కాని పని చేశాడనీ?'' అని అడిగాడు వామనరావు.

''ఇంతకన్నా ఘోరాలు పని ఇంకేం చేయాలి? బ్లడీ బాస్టర్డ్! ... పెళ్ళికాని ఒక ఆడపిల్ల మీద అభం శుభం తెలియని కన్నెపిల్ల మీద కట్టుకథ లల్లుతాడా?'' కోపంగా అంటూ 'ఏం చెబుతావు దీనికి?' అన్నట్టు వామనరావుకేసి చూశాడు నారాయణ రావు.

వామనరావు పలకలేదు.

''నూరు అబద్ధాలాడైనా ఒక పెళ్ళి జరిపించమంటారే—అలాంటిది ఎంత ధూర్తుడు కాకపోతే నూర్లకొద్దీ అబద్ధాలాడి ఆ అమ్మాయిని చూడ వొచ్చిన వాళ్ళందరి మనసులూ విరిచి ఆ అమ్మాయికి సంబంధాలు కుదరకుండా చెడగొడతాడా?''

''నెక్స్ట్?'' అడిగాడు వామనరావు.

''నీ కోతి మొహాన్ని నేను ప్రేమించడం లేదని ఆమె కుండబద్దలు కొట్టినట్టు చెబితే, సిగ్గుపడి ఊరుకుండాల్సింది పోయి, కుయుక్తులు పన్ని ఆమెను పెళ్ళికి అంగీకరింపజేస్తాడా?''

''. . . . . .''

''తనంటే ఇష్టపడని అమ్మాయి మెళ్ళో మూడు ముళ్ళువేసి, ఆమె జీవితాన్ని నరకం చేయడానికి సిద్ధపడతాడా? డర్టీ రోగ్ ...''


ఆవేశపడిపోతున్నాడు నారాయణరావు. రొప్పుతూ ఇంకా ఏదో అనబోతుంటే, మధ్యలో అడ్డుకుని అతణ్ణి వారిస్తూ అన్నాడు వామనరావు: ''ప్లీజ్, డోంట్ గెట్ ఎక్సైటెడ్. ఇప్పుడు నీ కొంపలేం అంటుకుపోయాయని నువ్వింతగా ఇదై పోవడం?''

ఏమని చెబుతాడు నారాయణరావు?

రమణమూర్తి చెప్పిన కట్టు కథలు నమ్మి సుమలత పట్ల తనకు గల ప్రేమను చంపుకున్నాననీ, 'ఐ లవ్ యూ, సుమా' అనాల్సింది పోయి 'నన్నే చూపు చూడు సుమా!' అనడిగి చెంప దెబ్బ తిన్నాననీ, జీవితంలో ఒక అమూల్యమైన అవకాశాన్ని పోగొట్టుకున్నాననీ, అందు కిప్పుడు తన మనసు భగభగా మండిపోతున్నదనీ — ఎలా చెప్పగలడు?

చెప్పలేక, గుటకలు మింగుతూ అన్నాడు: ''మన కొంపలే అంటుకో నక్కర్లేదు. పొరుగు వాని కొంప అంటుకుంటున్నప్పుడు ఆర్పడానికి సాయపడడంకూడా మానవ ధర్మమే!''

''వెల్. నీ మంచి బుద్ధికి నా జోహార్లు. కాని చూడు, నారాయణరావ్! ఇప్పుడు నువ్వనుకుంటున్నట్టు ఇక్కడ ఎవరి కొంపలూ అంటుకుపోలేదు. సో ప్లీజ్ డోంట్ వర్రీ'' అని ఒకక్షణం వ్యవధి ఇచ్చి చెప్పుకుపోయాడు వామనరావు: ''కార్యసాధన కొరకు రమణమూర్తి అల్లిన కథలు కట్టుకథలని, రమణమూర్తి తన ప్లాన్ అంతా నాకు ముందే తెలియజేసి ప్రొసీడ్ అయ్యాడు గనుక నాకు తెలుసు. ఇప్పుడు నా శక్తికొద్దీ ప్రచారం చేస్తాను అసలు నిజాన్ని. కాలక్రమేణా ఆ కథలు మాసిపోకపోవు. ఒక వేళ మాసిపోకుండా మిగిలిపోయినా కొంపలేం మునగవు. అసలు వాళ్ళు — ఐ మీన్ రమణమూర్తి, సుమలత సఖ్యంగా ఉంటే ఆ విషయంలో ఎవ రేమీ అనుమానించ నక్కర్లేదు. ఉంటారు. రమణమూర్తి లవ్స్ హెర్ సో మచ్.



# జ్వాలాక్షతలు

రేపటి పంట పొలాలలో
అగ్నిజ్వాలాక్షతలు చల్లుతున్నా
మాపటి దినాలకండలు
రక్తపు బిందలై ప్రళయాగ్ని జ్వాలలై
మొలకలు వేయాలని
రేపటి పంట పొలాలలో
అగ్నిజ్వాలాక్షతలు చల్లుతున్నా!
పానజానికి చీర సింగారించి
ప్రజాస్వామ్యపు మేలిముసుగు
మదాలో నృత్యం చేయించి
సమాజాన్ని తప్పుదోవ పట్టిస్తున్న
నిరంకుశ ప్రభుతపై చీకటిపై
యుద్ధం ప్రకటించే
జనవాహిని గుండెల్లో
ప్రతీకారం బాంబులు పరిడించడానికి
రేపటి పంట పొలాలలో
అగ్నిజ్వాలాక్షతలు చల్లుతున్నా!
స్వార్థం తిని చీకటిని కక్కుతున్న
నీతికి సమాధి కట్టి
రేపటిని ప్రసవించి
ప్రతి గుండెలో
ఉదయాన్ని రగిలించడానికి
ప్రతి పెదిమపై
నవ్వులు చిందించడానికి
రేపటి పంటపొలాలలో
వెలుగు వెన్నెల సమతాళ్ళలో
కలిపిన నవతరం విత్తులను
చల్లుతున్నాను
రేపటి మహోదయానికి
నవోదయ గీతం రాస్తున్నాను!!

—ఎల్లోరా

ఆమెకి సంబంధాలు కుదరకుండా రమణమూర్తి అడ్డు పుల్లలు వేశాడన్నది ఇప్పుడు మైండ్ చేయాల్సిన విషయం కాదుగదా? రమణమూర్తే ఆమెను పెళ్ళి చేసుకుంటున్నాడు.

పోతే, నువ్వు ఎగ్రీ అవుతున్నట్టు ఆమె జీవితం నరకం గిరకం కాబోవడమనేది అర్థరహితం. రమణమూర్తి ఆమెను ప్రేమించాడు. ఆమె తిరస్కరించినా నిరాశపడకుండా ఆ ప్రేమను మరింతగా పెంపొందించుకొని — సీ, రమణమూర్తిది నిజమైన ప్రేమగనకనే అలా పెంపొందించుకో గలిగాడు — ఎలాగోలా చివరికి విజయాన్ని సాధించాడు.

విజయాన్ని సాధించడంలో అత నవలంబించింది కుయుక్తా మంచి యుక్తా అన్నది ఇప్పు డనవసరం. మొత్తానికి ఎంతగానో ప్రయత్నించిన మీదట దక్కించుకున్నాడు సుమలతని. కాబట్టి ఆమెను పువ్వుల్లో పెట్టి పూజించుకుంటాడే గాని, ఆమె జీవితాన్ని ఎంతమాత్రం నరకం చేయడు. ప్రస్తుతం రమణమూర్తి అంటే సుమలతకి ప్రేమ ఉండక పోవచ్చునేమో గాని, సుమలతని రమణమూర్తి ప్రేమిస్తున్నాడు — అది నిజం. గ్రహించగలిగితే అది ఆమె పాలిట వరం. ఆమె అది గుర్తించడానికి ఎంతోకాలం పట్టబోదు. వారి జీవితం నందనవనమౌతుంది.” ఏక బిగిని చెప్పి, నింపుగా ఊపిరి పీల్చుకుంటూ నారాయణరావు కేసి చూశాడు.

నారాయణరావు వామనరావుని వినడం లేదు. తన ఆలోచనల్లో తా నున్నాడు.

“ఇక ఈ జన్మలో దీనికి పెళ్ళి కాదేమో!” అన్న అనుమానం సుమలత తలిదండ్రుల్లో బలంగా నాటుకొనేలా చేసి, సుమలత తనను తిరస్కరించడానికి వీల్లేని పరిస్థితులను కల్పించి, అప్పుడు రంగంలోకి దూకి ఆమెను సాధించాడట రమణమూర్తి.

ఔరా! నిజంగా ఎంత మోసగాడు!

వాడి మాటలు నమ్మి, నిజంగా సుమలత మేడి పండేనేమో అని జడిసిపోయి ఊరకుండి పోయాడు తాను.

ప్చ్! అదృష్టం చేజారిపోయింది.

“రమణమూర్తి! యూ ఆ ర చీట్!” గొణుక్కోబోయి, గట్టిగా పైకే అనేశాడు నారాయణరావు.

“నో నానానా ... ఇక్కడ ఛీటింగ్ అన్న ప్రశ్నే లేదు. రమణమూర్తి తాను కోరుకున్నది సాధించుకోవడానికి అనుకూలమైన పరిస్థితులన్నీ క్రియేట్ చేసుకున్నా డంతే.

నిజానికి కోరికలు అందరూ కోరుకోగలరు కాని, వాటిని నెరవేర్చుకోవడంలోనే ఒక మనిషి సత్తా ఎంతటిదో తెలుస్తుంది. చేతగాని వాడు అవకాశాల కోసం కాచుక్కూర్చుంటాడు. చేతనైనవాడు అవకాశాలను సృష్టించుకొంటాడు.

రమణమూర్తిని మోసగాడనీ, ధూర్తుడనీ, ఇంకా ఏమో అనీ అనుకోవడం భావ్యం కాదు. అతడు కార్య సాధకుడు-షర్ దట్ వియ్ ఆర్ టు కంగ్రాచ్యులేట్ హిమ్. గో ... గో అండ్ కంగ్రాచ్యులేట్ హిమ్” అన్నాడు వామనరావు.

లేచి నించున్నాడు నారాయణరావు. *

